- సోషల్ మీడియా తగ్గిస్తే మానసిక ఆరోగ్యం
- ఇక తక్కువ ఈవెంట్లతో పీఈ-సెట్
- నాగ్‌పూర్‌లో భారీ పేలుడు.. 9 మంది మృతి
- 10వేల సంవత్సరాలు నడిచే గడియారం
- శబరిమలలో పిల్లలకు ప్రత్యేక దర్శనం

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA



నేడు హైదరాబాద్‌కు రాష్ట్రపతి ముర్ము

సాయంత్రం ట్రాఫిక్ ఆంక్షలు › 2

సోమవారం MONDAY 18.12.2023 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 10+8 Pages: 10+8 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 173 ‖ వెల (Price) రూ.6.50 | సుబ్రహ్మణ్య షష్ఠి

సోమవారం, సూర్యోదయం: 6-40, సూర్యాస్తమయం: 5-45. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత ఋతువు మార్గశిర మాసం శుక్ల పక్షం తిథి: షష్ఠి పగలు 3-15 వరకు. నక్షత్రం: శతభిషం రాత్రి 1-21 వరకు. వర్జ్యం: ఉదయం 9-39 నుంచి ఉదయం 11-09 వరకు. రాహుకాలం: ఉదయం 8-03 నుంచి ఉదయం 9-26 వరకు. దుర్ముహూర్తం: పగలు 12-34 నుంచి పగలు 1-18 వరకు, పునర్ దుర్ముహూర్తం: పగలు 2-47 నుంచి పగలు 3-31 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-37 నుంచి రాత్రి 8-07 వరకు.

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD


www.ntnews.com /ntdailyonline

## వచ్చే ఐదేండ్లలో రిటైర్మెంట్లు

# 44,051

## రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల విరమణలు పునః ప్రారంభం






- వయోపరిమితి పెంపుతో 3 ఏండ్లపాటు విరామం
- రిటైర్మెంట్ వయసు 61కి పెంచిన కేసీఆర్ సర్కార్
- వచ్చే మార్చిలో రిటైర్ కానున్న 8,194 మంది
- 2024 నుంచి ఏటా 8-9 వేల మంది రిటైర్మెంట్
- 2028నాటికి 44,051మంది ఉద్యోగ విరమణ

హైదరాబాద్, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ): రానున్న మార్చి 31 తరువాత రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల విరమణలు పునఃప్రారంభం కానున్నాయి. కేసీఆర్ ప్రభుత్వం ఉద్యోగ విరమణ వయసును 61 ఏండ్లకు పెంచిన తరువాత తొలి బ్యాచ్ రిటైర్మెంట్లు 2024 మార్చి 31 నుంచి ప్రారంభం కానున్నాయి. 2024 మార్చి నుంచి డిసెంబర్ వరకు 8,194 మంది, 2025లో 9,213 మంది, 2026లో 9,231 మంది, 2027లో 8,917 మంది, 2028లో 8,496 చొప్పున ఉద్యోగులు విరమణ పొందనున్నట్టు సమాచారం. మొత్తంగా రాబోయే ఐదేండ్లల్లో 44,051 ఉద్యోగులు రిటైర్ కానున్నారు. రాష్ట్రంలో మొత్తంగా 3.5 లక్షల ఉద్యోగులు ఉన్నారు. అంటే 10 శాతానికి పైగా ఉద్యోగులు రాబోయే రోజుల్లో విరమణ పొందనున్నారు.

**61 ఏండ్లకు పెంచిన కేసీఆర్ సర్కారు**

తెలంగాణ ఏర్పాటు తర్వాత ఉద్యోగుల విభజనలో భాగంగా కొంత మంది ఉద్యోగులను తెలంగాణకు, మరికొందరిని ఆంధ్రప్రదేశ్‌కు కేటాయించారు. ఈ నేపథ్యంలో తెలంగాణలోని కీలకశాఖల్లో ఉద్యోగుల కొరత ఏర్పడింది. దీనికితోడు ఏటా వేలాది ఉద్యోగులు విరమణ పొందాల్సి ఉండటంతో ప్రభుత్వ విభాగాలన్నింటిలో ఉన్నతోద్యోగుల కొరత తలెత్తకుండా నివారించేందుకు కేసీఆర్ ప్రభుత్వం వ్యూహాత్మకంగా › 2వ పేజీలో

- భగీరథ ఫలం




కేసీఆర్ ప్రభుత్వం విజయవంతంగా చేపట్టిన మిషన్ భగీరథ ఫలితమిది. ఆదిలాబాద్‌లోని మారుమూల పల్లెల్లోనూ, గోండు గూడేల్లోనూ శుద్ధజలం ఇంటిముందుకే వస్తున్నది. ధరమడుగు గ్రామంలో నీళ్లు పట్టుకుంటున్న మహిళ

# కొత్త ఏడాదిలోనూ కోతలే!

## అన్ని రంగాల్లో భారీగా లేఆఫ్‌లు ఉంటాయని అంచనా

- గత రెండేండ్ల నుంచి కొలువుల్లో భారీ కోత
- 2024లో అమెరికాలోనే లక్షల్లో తొలగింపులు
- యూఎస్ కాంగ్రెషనల్ బడ్జెట్ ఆఫీస్ వెల్లడి
- 29 శాతం మందికి ఉద్వాసన పలికిన బోల్ట్ సంస్థ
- లేఆఫ్‌ల ప్రభావం ఇండియాలోనూ పడే అవకాశం
- ఉద్యోగులను భారీగా తగ్గిస్తున్న స్టార్టప్ కంపెనీలు
- గత రెండేండ్లలో భారత్‌లో 35 వేల మందిపై వేటు



› 6

ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న సంక్షోభపరిస్థితుల ప్రభావం కొలువుల మీద పడుతున్నది. ఆర్థికమాంద్యం ఛాయలతో గత రెండేండ్లుగా లక్షల సంఖ్యలో ఉద్యోగాలు మాయమయ్యాయి. ఇదే ధోరణి కొత్త ఏడాదిలోనూ కనిపించేలా ఉన్నది. లక్షలాది కొలువులకు కోతపడవచ్చునని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**సీఎంతో ఆర్బీఐ మాజీ గవర్నర్ భేటీ**

రాష్ట్ర ఆర్థికస్థితిపై రాజన్-రేవంత్ చర్చ › 2

**6% వృద్ధి ఉన్నా పేద దేశమే**

2047 నాటికి దిగువ మధ్య దేశంగా భారత్

ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ › 6



› 5

గురుకుల ప్రవేశాలకు

## దరఖాస్తులు

5వ తరగతి అప్లికేషన్లకు జనవరి 6 తుది గడువు..

ఫిబ్రవరి 11న ప్రవేశ పరీక్ష



› 3

మున్సిపల్ శాఖ ముఖ్యకార్యదర్శిగా

## దానకిశోర్

11 మంది ఐఏఎస్, 10 మంది ఐపీఎస్‌ల బదిలీలు

మరో ఐదుగురు పోలీస్ అధికారులకు స్థాన చలనం

ప్రభుత్వ ఉత్తర్వులు జారీ



› 5

ముగ్గురు అయ్యప్ప భక్తుల

## దుర్మరణం

శబరిమల నుంచి వస్తుండగా తమిళనాడులో రోడ్డుప్రమాదం

మృతులు ములుగు జిల్లా కమలాపురం వాసులు



నిద్రలేమితో క్యాన్సర్ ముప్పు › 6

బుద్ధిమాంద్యం, పార్కిన్సన్స్ వంటివి వచ్చే ప్రమాదం

తాజా అధ్యయనం హెచ్చరిక



› 5

లైఫ్ మిషన్ నోడల్ అధికారిగా

## చంద్రశేఖర్‌రెడ్డి

బీఈఈ సౌత్ మీడియా సలహాదారుగా బాధ్యతలు

కేంద్ర ప్రభుత్వ సంస్థల్లో తెలుగు వ్యక్తికి అరుదైన గౌరవం

- వెచ్చని పాట్లు



అడవుల జిల్లా ఆదిలాబాద్ చలితీవ్రతకు గజగజ వణుకుతున్నది. పల్లె, పట్టణం తేడా లేకుండా పొగమంచు కురుస్తున్నది. గుడిహత్నూర్ మండలంలో ఉదయంపూట పొయ్యి దగ్గర చలికాచుకుంటున్న చిన్నారులు

# రాష్ట్రంపై మంచుదుప్పటి

- భారీగా పడిపోతున్న ఉష్ణోగ్రతలు
- సాధారణం కంటే 2 డిగ్రీలు తక్కువ
- మూడు రోజులు మరింత తగ్గే చాన్స్ › 2

రాష్ట్రవ్యాప్తంగా రాత్రి ఉష్ణోగ్రతలు వేగంగా పడిపోతున్నాయి. ఇటీవలి సైక్లోన్ ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా మొదలైన చలితీవ్రత.. క్రమంగా పెరుగుతూ వస్తున్నది. ఉదయం పదిగంటలైనా వీధుల్లో మంచుతెరలు తొలగడంలేదు. సాయంత్రం ఆరుదాటితే పొగమంచు కమ్మేస్తున్నది. రానున్న మూడురోజులు చలితీవ్రత మరింత పెరగవచ్చని వాతావరణశాఖ హెచ్చరించింది.

# గర్జించిన ఆకాశ్

- ఒకేసారి 4 లక్ష్యాల ఛేదించిన రక్షణ వ్యవస్థ
- విజయవంతంగా పరీక్షించిన డీఆర్డీవో
- ఈ సామర్థ్యం కలిగిన తొలిదేశంగా భారత్



న్యూఢిల్లీ, డిసెంబర్ 17: భారత భద్రతా బలగాలు తమ ఆయుధ సంపత్తిని మరింత బలోపేతం చేసుకొంటున్నాయి. సరిహద్దుల్లో అటు పాకిస్థాన్, ఇటు చైనాతో నిరంతరం ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో తమ ఆయుధ శక్తిని పెంచే పనిలో పడ్డాయి. సరికొత్త ఆవిష్కరణల్లో భాగంగా పలు ఆయుధ వ్యవస్థలు భారత ఆర్మీ, వాయు, నేవీ దళాల్లో చేరుతున్నాయి. తాజాగా 'ఆకాశ్' మిస్సైల్ శక్తి సామర్థ్యాలను ప్రదర్శించడం ద్వారా దేశ ఆయుధ వ్యవస్థ శక్తిని భారత్ మరోసారి ప్రపంచానికి చాటింది. ఏకకాలంలో నాలుగు లక్ష్యాలను అత్యంత కచ్చితత్వంలో ఛేధించడం ఈ క్షిపణి వ్యవస్థ ప్రత్యేకత. దేశీయంగా అభివృద్ధి చేసిన అకాశ్ క్షిపణి వ్యవస్థ సామర్థ్యాన్ని భారత వైమానిక దళం(ఐఏఎఫ్) ఇటీవల సూర్యలంక ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో › 6వ పేజీలో



# మన పీవీకి ఆత్మక్షోభ!

- రెండు దశాబ్దాల తర్వాత కూడా అవమానాలేనా?
- జీవన్‌రెడ్డి వ్యాఖ్యలపై పీవీ కుటుంబ సభ్యుల ఆగ్రహం
- పార్థివదేహాన్ని బలవంతంగా హైదరాబాద్ పంపారు
- ఢిల్లీలో స్మారకం కడతామని కాంగ్రెస్ మోసం చేసింది
- మాజీ ప్రధాని పీవీ కూతురు, ఎమ్మెల్సీ వాణీదేవి ఆవేదన
- హైదరాబాద్‌లో అంత్యక్రియలు కుటుంబం కోరలేదు
- జీవన్‌రెడ్డి ప్రకటన అంతా అవాస్తవం: పీవీ ప్రభాకర్‌రావు

హైదరాబాద్, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ): మాజీ ప్రధాన మంత్రి, దివంగత పీవీ నరసింహారావు ఆత్మను కాంగ్రెస్ నేతలు మరోసారి క్షోభ పెడుతున్నారని ఆయన కుటుంబసభ్యులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆయన మరణించి దాదాపు రెండు దశాబ్దాలు గడుస్తున్నా, ఇప్పటికీ పదే పదే పచ్చి అబద్ధాలు చెప్తూ అవమానిస్తున్నారని రగిలిపోతున్నారు. పీవీ మరణానంతరం ఆయన అంత్యక్రియలు ఢిల్లీలోనే నిర్వహించాలని కుటుంబసభ్యులు పట్టుబట్టారు. కానీ, అప్పటి కాంగ్రెస్ సీనియర్ నేత ఒకరు అది సాధ్యం కాదని చెప్పి పార్థివదేహాన్ని హైదరాబాద్‌కు పంపించారు. ఢిల్లీలో పీవీ స్మారకం నిర్మించాలన్న డిమాండ్‌ను కూడా కాంగ్రెస్ పట్టించుకోలేదు. మాజీ ప్రధానులందరికీ ఢిల్లీలో ప్రత్యేకంగా ఘాట్‌లు నిర్మించినా, ఇప్పటికీ పీవీకి ప్రత్యేకంగా ఎలాంటి స్మారకం నిర్మించకపోవడం ఆ పార్టీ పెద్దలు తెలంగాణ బిడ్డ పీవీని అవమానించిన తీరుకు నిదర్శనం. పీవీ విషయంలో నాడు కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ తీవ్ర అన్యాయం చేసిందనేది ఎవరూ కాదనలేని వాస్తవం. నిజానికి కేసీఆర్ ప్రభుత్వం వచ్చిన తరువాతనే హైదరాబాద్‌లో పీవీ విగ్రహం ఏర్పాటు చేసింది. తెలంగాణతోపాటు దేశ, విదేశాల్లో పీవీ › 2వ పేజీలో

## హరీశ్ మాటల్లో తప్పేముంది?

- మాజీ ప్రధానికి కాంగ్రెస్ అన్యాయంపైనే ప్రశ్నించారు
- పీవీని సొంతపార్టీ హైకమాండే అవమానించలేదా?
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ ధ్వజం › 2

# గుబ్బరోగం మిర్చి రైతు ఆగం

- అప్పుల వలయంలో రైతులు విలవిల
- తీవ్ర నష్టాలు తట్టుకోలేక బలవన్మరణం
- మహబూబాబాద్‌లో వారంలోనే ఇద్దరు
- మరో మహిళా రైతు పరిస్థితి విషమం



మహబూబాబాద్, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ): గుబ్బరోగం మిర్చి రైతుల జీవితాలను ఆగమాగం చేస్తున్నది. మిర్చి పంటలకు తెగుళ్లకు తోడు ఇటీవలి తుఫాన్ ప్రభావంతో గుబ్బరోగం సోకుతున్నది. ఒక మొక్క నుంచి మరో మొక్కకు పురుగులు వేగంగా విస్తరిస్తూ పూతను రాలుస్తున్నాయి. ఈ పురుగులు మొక్కలో ఉన్న రసం మొత్తాన్ని పీల్చేస్తున్నాయి. దీంతో › 5వ పేజీలో

- వజ్ర విపణి



సూరత్‌లో ఆదివారం ప్రారంభమైన 'డైమండ్ బోర్స్' (ఎస్‌డీబీ) భవనమిది. ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాలయ భవన సముదాయంగా ఇది నిలిచింది. వజ్రాల పరిశ్రమకు వెన్నుదన్నుగా 67లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో దీన్ని నిర్మించారు. › 6

## "పార్లమెంట్ ఘటన వెనుక ఎవరున్నారో తేలాలి

- దీనిపై అనవసర రాద్ధాంతం తగదు
- భద్రతా వైఫల్యంపై తొలిసారి స్పందించిన ప్రధాని నరేంద్రమోదీ
- సూరత్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాలయం ప్రారంభం

